


సైనిక పతాక నిధికి విరాళం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల సహాయార్థం సాయుధ దళాల పతాక నిధికి ఇచ్చిన విరాళాలకు ఆదాయపు పన్ను మినహాయింపు కలదని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్ విజయ శంకర్ రెడ్డి తెలియజేశారు. ఈ విరాళాలను నేరుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రీమ్స్‌పేట అకౌంట్ నెంబర్ 62125384416 లో జమ చేయవచ్చని, లేదా నేరుగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో చెల్లించి రశీదు పొందగలరని ఆయన తెలియజేశారు మరిన్ని వివరాలకు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఫోన్ నెంబర్ 8688817824 లేదా 7382407242 లో సంప్రదించాలని ఆయన వివరించారు.

బతికున్నప్పుడే బంధాలను తెంపుకుంటూ...

నెన్నూరులో హృదయవిదారక ఘటన



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కొన ఊపిరితో బతుకు... పుట్టినూళ్లోనే తనువు చాలించాలనే ఆశా ఉంటుంది.. అయితే కొత్తనెన్నూరు గ్రామంలో స్మశానం లేదు.. పోయాక సమస్యలు తెచ్చుకోవడం ఎందుకని బతికుండగానే బంధాలను తెంపుకున్నాడు. పుట్టి పెరిగిన ఊరు వదులుకుని బంధువుల చెంతకు చేరాడు. ఇది కొన ఊపిరితో ఉన్న చందా సాహెబ్ దీనగాథ.

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నెన్నూరు పంచాయతీ కొత్త నెన్నూరులో అమానుషం చోటు చేసుకుంది. గ్రామంలో స్మశాన స్థలం లేకపోవడంతో కొన ఊపిరితో ఉన్న చందా సాహెబ్ అనే వ్యక్తిని కుటుంబ సభ్యులు బంధువుల గ్రామమైన దామలచెరువుకు తీసుకెళ్లారు. ఈ సంఘటనతో గ్రామంలోని ప్రజలందరూ కంటతడిపెట్టారు. పుట్టినప్పటి నుండి గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండి చనిపోయేటప్పుడు స్మశాన స్థలం లేక తన బంధువుల ఇంటికి తీసుకెళుతుండడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

అమాయక గిరిజనులకు న్యాయం చేయాలి

శ్రీకాళహస్తి -తడ రోడ్డుపై మెరుపు ధర్నా



ప్రజాశక్తి - వరదయ్యపాలెం

వరదయ్యపాలెం డ్వాక్రా సంఘాలకి సంబందించి కొన్ని పంచాయితీల గ్రూపులలో కోట్లలో స్కాం జరిగిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధితులంతా అమాయక గిరిజనులు కావడం గమనార్హం. డ్వాక్రా సభ్యుల ప్రమేయం లేకుండానే లోన్లు ఇస్తున్నారంటే ఇందులో పైస్థాయి అధికారుల ప్రమేయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై శుక్రవారం గిరిజన డ్వాక్రా మహిళలు సర్పంచి సాయిరెడ్డితో కలిసి వెలుగు కార్యాలయంలోని ఎపిఎం చంద్రబాబును కలిసి తమ లోన్లు పూర్తయ్యాయని, కొత్త లోన్లు ఇవ్వాలని అభ్యర్థించారు. అయితే 'నో డ్యూ సర్టిఫికేట్ ఉంటేనే ఇవ్వగలను' అని చెప్పడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబూరు ఎస్టీ కాలనీ మహిళలు శ్రీకాళహస్తి తడ రోడ్డుపై ధర్నా చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఎఎస్ఐ షణ్ముగం చేరుకుని వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. సర్పంచి సాయిరెడ్డి వారికి న్యాయం చేసే వరకూ అక్కడనుంచి కదిలేది లేదని తేల్చి చెప్పారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఇప్పటివరకూ ఏ గ్రూపులో చేరకుండా ఒక్క లోను కూడా తీసుకోని నలుగురు గిరిజన మహిళల పేరుతో వారి ప్రమేయం లేకుండానే లక్ష రూపాయల చొప్పున లోన్లు తీసుకుని ఉండటం గమనార్హం.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి : కలెక్టర్



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరపాలక సంస్థ పరిధిలో పేదలకు మంజూరు చేసిన లేఔట్ లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, ప్రభుత్వ ప్రాధాన్యతా పథకం అనేది గుర్తుంచుకుని లే ఔట్ ఇన్‌ఛార్జిలు పనిచేయాల్సి వుంటుందని, అలసత్వం సహించేది లేదని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో తిరుపతి నగరపాలక పరిధిలో మంజూరు అయిన గహాలు, ఇంటి స్థలాలు కేటాయింపు పై కలెక్టర్ , నగరపాలక కమిషనర్ అనుపమ అంజలి , తిరుపతి , శ్రీకాళహస్తి ఆర్డీఒలతో, హౌసింగ్ లే ఔట్ ఇన్‌ఛార్జిలతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సూచిస్తూ లే ఔట్ ఇంచార్జులు మరోమారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి కేటాయించిన గహాల వద్ద నిర్మాణాలకు అనువుగా వుందా , ఎత్తుపల్లాలు, కాలవలు వంటివి ఉంటే వాటిని సరిచేయడం చూడాలని అన్నారు. ఇప్పటికే కేటాయించిన 5 లే ఔట్ లలో 19,522 గహాలలో ప్రారంభంకానివి 4 వేల వరకు ఉన్నాయని, రానున్న జనవరి 15 నాటికి జియో ట్యాగింగ్ చేపట్టి అన్ని గహ నిర్మాణాలు ప్రారంభించాలని , నిర్మాణాల్లో వున్న వాటి స్టేజ్ కన్వర్షన్ వేగవంతంగా జరగాలని అన్నారు. అర్హతగల లబ్దిదారులకు 90 రోజుల ఇళ్ల స్థలాల మంజూరు కూడా అందుబాటులో వున్న చోట కేటాయింపుకు సిద్ధంగా వుండాలని సూచించారు. లే ఔట్ లలో వసతులకోసం నిర్దేశించిన రహదారులు, కమ్యునిటీ హాల్స్ , ఇతర సౌకర్యాల కోసం కేటాయించిన 40 శాతం స్థలం అనువుగా వున్నది లేనిది చూడాలని తెలిపారు. ఎం.కొత్తపల్లి లే ఔట్ లో కొంత మేర లెవలింగ్ పెండింగ్ వుందని త్వరగా పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. బాధ్యతతో పనిచేయాలని, ఇప్పటికే 9 నెలలు గడిచిందని, వాస్తవ పరిస్థితులు గమనించి అవగాహనతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమీక్షలో ఆర్డీవోలు కనక నరసారెడ్డి , రామారావు, హౌసింగ్, నరేగా పిడి శ్రీనివాస ప్రసాద్ , ఈఈ చంద్ర శేఖర్ బాబు , తహసిల్దార్లు వెంకటరమణ, శివప్రసాద్, ఉదయ్ సంతోష్ ,నగరపాలక డిప్యూటి కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి పాల్గొన్నారు

హై రిస్క్ గర్భిణులను గుర్తించాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

వైద్య ఆరోగ్య శాఖ జిల్లాలోని హై రిస్క్ గర్భిణులను గుర్తించి ప్రసవ సమయానికి ఏడు రోజుల ముందే ఆసుపత్రులలో చేరేలా చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఏ ఒక్క తల్లి బిడ్డ మరణించడానికి వీలు లేదని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని రెవెన్యూ డివిజన్ ల, మండల స్థాయి అధికారులతో వివిధ పథకాల అమలు పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హై రిస్క్ గర్భవతుల జాబితా సచివాలయాల్లో సంబందిత పి.హెచ్.సి లలో అందుబాటులో ఉండాలని ఆ మేరకు వైద్య చికిత్సలపై దష్టి పెట్టాలని అన్నారు. పౌష్టికాహారలోపం, బరువు తక్కువ, ఎదుగుదల లేని పిల్లల గుర్తింపు వారికి పౌష్టికాహారం అందించేందుకు ఐ.సి.డి.ఎస్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టి అనీమియా తగ్గింపుకు కషి చేయాల్సి ఉంటుందని అన్నారు. సచివాలయాలలో పౌర సేవలు పెంచాలని, బయోమెట్రిక్ హాజరు శాతం వందకు చేరాలని సూచించారు. సచివాలయాలలో అందిన సేవా రుసుములను తక్షణమే ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని డిజిటల్ అసిస్టెంట్ల వద్ద అధిక మొత్తం నిల్వ ఉండరాదని సూచించారు. ఆదార్ సవరణలలో చిన్న పొరబాటుకు అవకాశం ఇవ్వరాదని సూచించారు. డి.ఎల్.డి.ఓ సుశీల దేవి, పి.డి లు హౌసింగ్, నరేగా శ్రీనివాస ప్రసాద్ , డి.ఆర్.డి.ఏ జ్యోతి, మెప్మా రాధమ్మ, ఐ.సి.డి.ఎస్ జయలక్ష్మి, పంచాయతి రాజ్ ఇంజనీర్ శంకర్ నారాయణ పాల్గొన్నారు..

న్యూ ఇయర్‌కు జిల్లాలో ప్రముఖుల పర్యటన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నూతన సంవత్సరం సందర్భంగా తిరుపతి జిల్లాలో ప్రముఖులు పర్యటించనున్నారని కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కరుమూరి వెంకట నాగేశ్వర రావు జనవరి 1 న కడప నుండి బయలుదేరి తిరుమల చేరుకొని బసచేస్తారు. జనవరి 2 న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని సాయంత్రం 5 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని విజయవాడ తిరుగుప్రయాణం కానున్నారు.

కర్ణాటక హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బివరలె, తమిళనాడు లోకాయుక్త జస్టిస్ పి.దేవదాస్, ఎపి లెజిస్లేటివ్ కౌన్సిల్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, తెలంగాణా బిసి వెల్ఫేర్ , పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర సమాచార కమిషనర్ (ఆర్ టి ఐ) బివి రమణకుమార్, మధ్యప్రదేశ్ హోమ్ మినిస్టర్ డా.నరోత్తం మిశ్రా, తెలంగాణా రాష్ట్ర సమాచార కమిషనర్ (ఆర్ టి ఐ)డా. మొహమ్మద్ అమీర్ తిరుమలలో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు జనవరి 3 న మధ్యాహ్నం 2.00 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుమల వెళ్లి బస చేస్తారు. జనవరి 4 న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని , 11.45 గంటలకు తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీట్ ద ప్రెస్ కార్యక్రమం, మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జర్నలిజం ప్రొఫెసర్ల తో సమావేశమై తిరుపతి శ్రీపద్మావతి అతిథి గహంలో బస చేసి జనవరి 5 న నెల్లూరు జిల్లా బయలుదేరి వెళ్లనున్నారు.

తిరుపతిలో 19,142 పింఛన్ లబ్దిదారులు : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పెరిగిన పించన్లతో కలిపి జనవరి నుండి 19,142 మందికి పించన్లు అందిస్తున్నట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డితో జరిగిన వీడియో కాన్ఫరేన్స్ సమావేశంలో కమిషనర్ అనుపమ మాట్లాడుతూ ఇప్పటి వరకు 18504 పించన్లు అందిస్తున్నామని, ఇప్పుడు కొత్తగా 638 పించన్లు పెరగగా, మొత్తం కలిపి ఈ జనవరి నుండి 19142 పించన్లను అందిస్తున్నట్లు వివరించారు. గత పించన్ 2500 రూపాయల నుండి ఈ జనవరి నుండి 2750 రూపాయాలు అందించడం జరుగుతుందని, మొత్తంగా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 5 కోట్ల, 41 లక్షల, 73 వేల రూపాయాలను ఈ జనవరి నుండి ఇస్తున్నట్లు ఆమె తెలియజేసారు. అదేవిధంగా అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డిలతో కమిషనర్ అనుపమ మాట్లాడుతూ జనవరి మొదటి తేది నుండే పించన్ల పంపిణి జరుగుతుందని, జనవరి మూడున రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగే పెరిగిన పించన్ వారోత్సవాలకు అనుబంధంగా తిరుపతిలో కూడా పించన్ దారులతో వేడుక కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ అనుపమ అంజలి సూచనలు జారీ చేసారు.

ఈ సమావేశంలో హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికష్ణ, సూపరింటెండెంట్లు పి.రవి, గాలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ప్రతి వ్యక్తీ పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని డాక్టర్ గూడారు జగదీష్ తెలిపారు. తిరుపతిలోని రాష్ట్రీయ సేవా సంస్థలో రెండు రోజుల పాటు నిర్వహించిన కీళ్లు, ఎముకల వైద్య శిబిరంలో ఆయన దాదాపు 340 మంది రోగులను పరీక్షించారు. వారికి అవసరమైన సూచనలు, సలహాలను అందించారు. శస్త్ర చికిత్సలు అవసరం ఆయిన వారిని గుర్తించారు. ఈ వైద్య శిబిరంలో రెనోవా సంస్థ ప్రతినిధులు మురళి, నవీన్, శ్రీమారుతి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా అక్రమాలపై విచారణ జరపాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మెప్మా అక్రమాల్లో, అధికారుల ఆధిపత్య పోరులో ఒక టీ ఎల్ ఎఫ్ ఆర్ పి ఆత్మహత్యాయత్నంపై ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఐద్వా జిల్లా కార్యదర్శి పి సాయి లక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి అధికారులను ప్రశ్నించారు. ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడి రమాదేవి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న డిఎల్ఎఫ్ ఆర్.పి.ను ఐద్వా, సిపిఐ నాయకులు కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అనంతరం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ తిరుపతి మెప్మా కార్యాలయంలో ఆధిపత్య పోరు కొనసాగుతోందని అనేకసార్లు అధికారుల దష్టికి తెలియపరచినప్పటికీ అధికారులు వారిపై చర్యలు తీసుకోనందువలన ఈరోజు కింద స్థాయిలో పనిచేస్తున్న ఒక టిఎల్ఎఫ్ ఆర్ పి ఆత్మహత్య ప్రయత్నానికి దారితీసిందన్నారు. మెప్మాలో ఉన్న నాలుగు టిఎల్ఎఫ్‌ల్లో అభ్యుదయ, పద్మావతి, సరస్వతీ, స్పందన వీటికి సంబంధించి 170 సమాఖ్యలు, ఐదువేల పైచిలుకు సంఘాలు ఉన్నాయి. అయితే వీటిలో డ్వాక్రా సభ్యులు 55 వేల మంది పైచిలుకు ఉన్నారు. అందరికీ సంబంధించిన డబ్బులు, అప్పులు జమ ఖర్చులు మొత్తం టీఎల్ఎఫ్ లు బాధ్యులు చూస్తూ ఉంటారు. అయితే వీటిల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని అనేక దఫాలుగా పత్రికలలో వార్తలు వస్తున్నప్పటికీ వాటికి సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకున్నట్లు ఇంతవరకు ఎక్కడ తెలియపరచలేదు. అధికార యంత్రాంగం విజిలెన్స్ విచారణ జరిపించి పేద ప్రజల డబ్బులను ఇష్టానుసారంగా ఖర్చు చేసిన మెప్మా సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్ లో మెప్మా కార్యాలయం ఏర్పాటుచేసి,



అందులో సీ.ఎం.ఎం కు ఒక క్యాబిన్ ఏర్పాటు చేసినప్పటి నుండి ఈ ఆధిపత్య పోరు కొనసాగుతుందన్నారు. అదేవిధంగా ఒకరి టీ.ఎల్.ఎఫ్ పై మరొకరు జరిగిన తప్పులను ఆకాశరామన్న ఉత్తరాల ద్వారా కార్యాలయానికి పంపించడం ఆ లెటర్ లపై చర్చలు పెట్టుకోవడం దానికి సంబంధించి అనేక గొడవలు ఆఫీసు నందు జరిగిన ఏ ఒక్క రోజు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ , మెప్మా పీడీ , పట్టించుకోలేదు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు జయంతి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కే రాధాకష్ణ, చిన్నం పెంచలయ్య, జే విశ్వనాధ్, ఏఐటీయూసీ నాయకులు సర్దార్ శివ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, మహిళా సమాఖ్య రాష్ట్ర అక్షరాలు జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి నదియా, నగర కార్యదర్శి మంజుల పాల్గొన్నారు.

వేతన సవరణ బోర్డు ఏర్పాటు చేయాలి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఉత్పాదకరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాల అండ కరువవుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వందవాసి నాగరాజు అన్నారు. కార్మిక చట్టాలను సరిగ్గా అమలు పరిచి వారికి చేయూతనందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని మండిపడ్డారు. సిఐటియు కార్యాలయంలో శుక్రవారం సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల స్టడీసర్కిల్ జరిగింది. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం కుంటి సాకులు చూపి పేదలకందాల్సిన సామాజిక పెన్షన్లను తొలగించే కుట్ర చేయడం సిగ్గుచేటన్నారు. ఈ ఏడాది పెన్షన్ మొత్తాన్ని రూ.2750కు పెంచుతామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల పైగా పెన్షన్లను, రేషన్ కార్డులను తొలగించేందుకు పూనుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రైవేటు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయనీ, వేతన సవరణ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల తుది జీతభత్యాలు ఎందుకు ప్రకటించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సత్యవేడు సెజ్, శ్రీకాళహస్తి ప్రాంత పరిశ్రమల్లో కార్మికుల చేత 12 గంటలు పని చేయిస్తున్నారనీ, వారికి రావాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ బకాయి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమణయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి జనార్ధన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులకు టీటీడీ జేఈవో సూచన

తిరుపతి సిటీ : సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులతో సంయమనం, సహనంతో వ్యవహరించాలని టీటీడీ జేఈవో సదా భార్గవి ఉద్యోగులకు సూచించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 2 నుండి 11వ తేదీ వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా తిరుపతి లోని 9 ప్రాంతాల్లో సుమారుగా 100 కౌంటర్ల ద్వారా సర్వదర్శనం టోకెన్లు జారీ చేయడానికి ఏర్పాట్లు సిద్ధం అవుతున్నాయి. సర్వదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లలో విధులకు నియమించిన సిబ్బందికి శుక్రవారం శ్వేత భవనంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఐటి జిఎం సందీప్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి : డిఇఒ

తిరుపతి టౌన్ : పేద పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసే లక్ష్యంతో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కషి చేయాలని డి ఇ ఓ డాక్టర్ శేఖర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2023 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, జీవోల సంపుటిలను జిల్లా మధ్యాహ్న భోజన సమన్వయకర్త జయరామ నాయుడుతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు ప్రధానంగా ఉపాధ్యాయుల వత్తి పరమైన సమస్యల పరిష్కారంలో ముందుంటాయని, అదే సమయంలో పిల్లల విషయంలోనూ అంతే శ్రద్ధ చూపి వారిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూ టీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జీజే రాజశేఖర్, కే ముత్యాల రెడ్డి ,గౌరవాధ్యక్షులు కే శేఖర్, జిల్లా సహాధ్యక్షులు కేఎస్బి సూర్య ప్రకాష్, కోశాధికారి పత్తిపాటి రమేష్ నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్లు దాసరి మునయ్య, దేవరాల నిర్మల, ఎం రామ్మూర్తి, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, ఇంగిలాలమస్తానయ్య, అవనిగడ్డ పద్మజ, ఎం దామోదరం శెట్టి, కె శేఖర్ హాజరయ్యారు.

ఐటిఐ విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ బ్రిడ్జ్ కోర్స్ : శ్రీలక్ష్మి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

పాలిటెక్నిక్‌లో రెండో సంవత్సరం ప్రవేశానికి అర్హత పరీక్షకు 60 శాతం మార్కులతో 10 విద్యార్హతగా, ఐటీఐలో 2 సంవత్సరాల కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తిరుపతిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు ఐ టి ఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కాలానికి ఎలాంటి అలవెన్సులూ చెల్లించబడవు. అర్హులైన అభ్యర్థులు తమ ఐటీఐ, 10వ తరగతి సర్టిఫికెట్లు జిరాక్స్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోగ్రాఫ్‌లతో డిసెంబర్ 30 నుండి జనవరి 7 వరకు నమోదు అవకాశం కలదు. నమోదు తర్వాత శిక్షణ 9వ తేదీ నుండి ఫిబ్రవరి 8 వరకు నిర్వహించబడుతుందని, మరింత సమాచారం కొరకు మురళీకష్ణ (ట్రైనింగ్ ఆఫీసర్), సెల్. 7799679351, 9293741997, 9492861369 నంబర్లలో సంప్రదించవచ్చు అని ఆప్రకటనలో తెలిపారు

అమ్మవారి సేవలో తమిళనాడు గవర్నర్

తిరుచానూరు: శ్రీ పద్మావతి అమ్మవారిని తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణ రవి కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వేద ఆశీర్వాదం మండపంలో వేద పండితులు వేదాశీర్వచనము చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వీజీవో మనోహర్, ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు, ఏఈఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రాగద్వేషాలకు అతీతంగా న్యూఇయర్ వేడుకలు : ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటి



న్యూ ఇయర్ వేడుకలను రాగద్వేషాలకు అతీతంగా జరుపుకోవాలని, బహిరంగప్రదేశాల్లో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు వాహనాలను సీజ్ చేస్తామన్నారు. మద్యం తాగి బైక్‌లు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. బైక్, కార్ రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్పెషల్‌డ్రైవ్‌లో బ్రీథ్‌ఎనలైజర్లకు పట్టుబడి మరలా అదే నేరానికి పాల్పడిన వ్యక్తులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచి రిమాండ్‌కు పంపడం జరుగుతుందన్నారు. వేడుకల సందర్భంగా సాంస్కృతికంగా కించపరిచేలా అశ్లీల నృత్య కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు. బార్లు, వైన్‌షాపులు నిర్ణీత సమయంలో మూసివేయాలన్నారు.

యోగా అసోసియేషన్ క్యాలెండర్లు ఆవిష్కరణ

తిరుపతి సిటీ : 'యోగా అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు డిస్ట్రిక్ట్ " క్యాలెండర్లను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి నాణ్యమైన జీవన విధానానికి యోగా సాధన ఎంతో దోహద పడుతుందని, నిరంతర యోగసాధన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని తెలిపారు. అంతేకాక ఇప్పుడు ప్రపంచాన్ని వణికిస్తున్న కోవిడ్ బీఎఫ్-7 వైరస్ నీ ఎదుర్కోడానికి యోగ సాధన ఎంతైనా అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ఆర్‌డిఒ రామారావు, ఉమ్మడి చిత్తూరు జిల్లా యోగా అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి ఎస్. శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.



తిరుపతిలో...



పుత్తూరులో..

విద్య, ఉపాధి హక్కులకై సమరశీల పోరాటాలు: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - క్యాంపస్ / పుత్తూరు టౌన్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో భారీగా నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు రవి ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ దేవప్రసాద్ రాజ్ కేక్ కట్ చేసి విద్యార్థులకి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్. మాధవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి గా ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజా సంపద మొత్తాన్ని ఇద్దరూ కార్పొరేట్ అధిపతులకు అప్పజెప్తున్నారని, ఫలితంగా ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. విద్యకు కేంద్ర బడ్జెట్ లో 30శాతం నిధులు, రాష్ట్ర బడ్జెట్ లో 6శాతం నిధులు కేటాయించాలని విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పూర్తి గా ప్రయివేటీకరణ చేసేందుకు సన్నాహాలు గా బడ్జెట్ లో క్రమేణా కేటాయింపులు తగ్గిస్తున్నారని దాని పర్యవసానంగా అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాల లో నియామకాలు చేపట్టకుండా, ఔట్ సోర్సింగ్, డైలీ వేజెస్ పేరుతో పని పూర్తి చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలు కూడా ఊడగొడుతున్నదని, 2023 సంవత్సరాన్ని పోరాటాల సంవత్సరం గా మార్చేందుకు ఎస్ఎఫ్ఐ దేశ వ్యాప్తంగా ఈ ఆవిర్భావ దినోత్సవం నాడు భవిష్యత్తు కార్యాచరణకు విద్యార్థులను చైతన్యం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ అక్బర్, ఉరుకుందు, హరిత, తేజ, నాయకులు శివ,పథ్వి, సునీల్, మౌనిక, శ్రేష్ఠ, రంజిత్, హరి, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు ఆర్.వెంకటేష్ సారథ్యంలో జెండాను ఆవిష్కరించారు. నాయకులు గణేష్, హరి, దేవేంద్ర, సురేష్, ఉదయ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌లో సమస్యల తాండవం

- అపరిశుభ్రంగా మరుగుదొడ్లు
- నీటి సమస్యతో ఇబ్బందులు
- ఆందోళనలో విద్యార్థులు



ప్రజాశక్తి-రేణిగుంట : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్దనున్న బీసీ హాస్టల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. అందులో భాగంగా హాస్టల్‌లోని మరుగు దొడ్లు, నీటి సమస్య చాలా ఎక్కువైంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. విద్యార్థులకు ముఖ్యంగా మరుగుదొడ్లు కట్టించినప్పటికీ వాటిని శుభ్రపరిచే పాపాన పోలేదు. దీంతో విద్యార్థులు మలమూత్రాలు విసర్జనకై బయటవెళ్తున్నారు. గత కొంతకాలంగా ఈ సమస్య ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదో తెలియడం లేదని. కొంతమంది స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని విచారించగా తమకు రావాల్సిన నిధులు రావడంలేదని ఏదైనా తమ చేతి ద్వారానే వేసుకొని మర మ్మతులు చేపట్టాలని వార్డెన్ వెంకటే శ్వర్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నాడు - నేడు పనులు చేపట్టినప్పటికీ వీటి పైన దృష్టి ఎందుకు పోవడం లేదో తెలియ రాలేదు. మరుగు దొడ్లు ఉన్నప్పటికీ వాటికి తలు పులు కూడా సరిగా లేవని, మరుగు దొడ్లు శుభ్ర పరచ కుండా వాటిని అలాగే వదిలేయ డంతో దుర్వాసన వెదజల్లు తోందన్నారు. ఎక్కడ విద్యార్థులు రోగాల బారిన పడతారోనని ఆందోళన చెందుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ బీసీ హాస్టళ్లను సమస్యలేని హాస్టల్‌గా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.



కార్మిక జెండాల తొలగింపు అప్రజాస్వామికం

అంగేరి పుల్లయ్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ల్యాంకో(ఎలక్ట్రో కాస్టింగ్ లిమిటెడ్) పరిశ్రమ వద్ద కార్మిక యూనియన్ జెండాలను తొలగించడం అప్రజాస్వామి కమనీ, ఆ యాజమాన్య నిరంకుశత్వ ధోరణికి నిదర్శనమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య శుక్రవారం విమర్శించారు. కార్మిక యూనియన్లకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే కార్మిక యూనియన్ల జెండాలను, షెడ్డును తొలగించడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. తమ హక్కుల సాధన కోసం ల్యాంకో పరిశ్రమ కార్మికులు యూనియన్లు ఏర్పాటు చేసుకున్నారనీ, గత ఇరవై ఏళ్లుగా సిఐటియు ఇక్కడ కార్మికుల పక్షాన పోరాడుతోందని గుర్తు చేశారు. అయితే ల్యాంకో యాజమాన్యం ప్రశ్నించే వారే లేకుండా చేసేందుకు కుట్రలు చేస్తోందనీ, ఎదిరించే వారిపై అక్రమ కేసులు పెడుతూ దౌర్జన్యాలకు పాల్పడుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాంకో యాజమాన్య నిరంకుశత్వాన్ని ప్రశ్నించిన పలువురు కార్మికులను ఇదివరకే తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ల్యాంకో అరాచకాలను ప్రశ్నించే చుట్టుపక్కల వారిపై కూడా దౌర్జనకాండకు దిగుతోందనీ, ఓ మాజీ పోలీస్ అధికారి సాయంతో అక్రమ కేసులు పెట్టి బెదిరి స్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ల్యాంకో యాజమాన్యం చేసిన తప్పును సరిదిద్దు కోకుంటే పరిశ్రమను ముట్టడిస్తామని హెచ్చరించారు.

చదువు పేదరికానికి అడ్డు కాదు

-విద్యతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు : ఆర్డీఓ కిరణ్ కుమార్

ప్రజాశక్తి -గూడూరు : చదువనేది పేదరికానికి అడ్డు కాదని విద్యతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్ర వారం గూడూరు మున్సిపల్ పరిధిలోని చవటపాలెం చర్చి ప్రాంగణంలో గిరిజన కుటుంబాలకు ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్‌క్లబ్‌ల దాతృత్వంతో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అదూరు రత్నం ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని పేర్కొన్నారు. ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని మెరుగు పర్చు కోవాలన్నారు. ప్రతి ప్రతి ఒక్కరూ చదువుకొని అందరికీ ఆదర్శం కావాలన్నారు. అనంతరం ఆర్డీవో చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సప్రభ, సభ్యులు సుజీవన, జీవని, శశి, కళ, పోలేపల్లి రమణారావు, పారి భాస్కర్, చిగురుపాటి పవన్, అగ్ని అభిషేక్ ఆలయం చర్చి ఫాస్టర్ ఎలేసా, ఫస్టర్స్ అసోచియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సురుటుపల్లి ఆలయ ధర్మకర్త మండలి..

ఆలయ ఛైర్మన్ పదవి ఎవరికో?

రేపటితో ముగియనున్న దరఖాస్తుల గడువు



ప్రజాశక్తి -సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో నామినేట్ పదవుల పందేరం మొదల య్యాయి. ఇందులో భాగంగానే నియోజవర్గంలోని నాగలా పురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్‌గా ఏవీఎం మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని ధర్మకర్తల మండలి రెండేళ్ల పదవి కాలం నవంబర్ ఐదో తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో కొత్త ధర్మకర్తల మండలి నియామకానికి డిసెంబర్ 12వ తేదీన దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల దాఖలు గడువు డిసెంబర్ 31వ తేదీతో ముగియనుంది. ఆలయ ధర్మకర్తల మండలికి ఇప్పటివరకు దాదాపు 300 దరఖాస్తులు దాఖలైనట్టు సమాచారం.

నియోజవర్గంలోనే నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాలెం, బుచ్చి నాయుడు కండ్రిగ, కెవిపురం తదితర మండలాల నుంచి పలువురు ఆశావ హులు దరఖాస్తులను కర్నూలు దేవా దాయ శాఖ అధికారులకు దాఖలు చేసినట్టు తెలిసింది. అయితే ఛైర్మన్ పదవి కోసం అధికార పక్షం చెందిన పలువురు ఆశావహుల కన్ను పడడంతో దీనిపై స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం దృష్టి సారించారు. రెండు వారాల క్రితమే దీనిపై నియోజవర్గంలోనే పలు మండలాల వైసీపీ ఆశావహులతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఆలయ ఛైర్మన్ పదవి కోసం పలువురు పోటీపడ్డా చివరకు జిల్లా రాజకీయాలను శాసిస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఆశీస్సులు, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సిఫార్సు ఎవరికి ఉంటుందో వారిని ఆలయ ఛైర్మన్ పదవి వరించే అవకాశాలు మెండుగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్‌గా మూడోసారి తనకు అవకాశం కల్పించాలని మాజీ ఆలయ ఛైర్మన్ మునిశేఖర్ రెడ్డి ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగి స్తున్నట్టు సమాచారం. ఇప్పటికే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని పలుమార్లు కలిసి విన్నవించుకున్నారు. ఇదే తరహాలో సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఏవీఎం బాలాజీ రెడ్డి కూడా తనకు అవకాశం కల్పించాలని ఇటు ఎమ్మెల్యే ఆదిమూలం, అటు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. కానీ ఈసారి ఆలయ ఛైర్మన్ పదవి విషయంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి కూడా దాసుకుప్పం గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఏవీఎం బాలాజీ రెడ్డి వైపే మొగ్గుచూపు తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే తరహాలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం కూడా సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ధర్మకర్తల మండలి నియామకానికి సంబంధించి సభ్యుల జాబితా కూడా కొలిక్కొచ్చినట్టు సమా చారం. ఏది ఏమైనా డిసెంబర్ 31కి దరఖాస్తు దాఖలు గడువు ముగుస్తుంది. తదనంతరం దరఖాస్తుల పరిశీలన ప్రక్రి యను దేవాదాయ అధికారులు చేపట్టను న్నారు. అనంతరం ధర్మకర్తల మండలి నియామకంపై ఉత్తర్వులు వెలువడనున్నది.

IN THE COURT OF V ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE, TIRUPATI.

EP.No.47/2019

Bali Reddy Gari Shankar Reddy ... Decree Holder/Plaintiff

Versus

M.Krishnaiah ... JDR/Defendant

To,

M.Krishnaiah, S/o. **Balakrishnaiah,** No. 5-1-15, S.D.Road, Tirupathi, formerly Chittor District, presently Tirupati Dist.

Where as, the above named Decree Holder / Plaintiff has filed **EP.No.47/2019** against you. Notice Ordered to you returned as **'UNSERVED'** and this Court has Ordered substituted service through Paper Publication. You are hereby Directed to appear before the Court on **03/01/2023** at **10:30 am** personally to answer the claim of the Decree Holder/ Plaintiff, failing which the case will be heard and decided in your absence. Given under my hand and seal of the Court on this **20th day of December 2022.**

V ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE, TIRUPATI.

IN THE COURT OF THE HON'BLE V ADDL., DISTRICT JUDGE, TIRUPATI

Execution Petition No. 41 /2018

Arbitration Case. No. 109 /2016

Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Tirupati rep., by its G.P.A. Holder P. Rajasekhar ... Decree Holder

And:
K.B. Vyas Kamlesh Kumar ... Judgment debtor

PROCLAMATION OF SALE NOTICE TO J.Dr U/o XXI, Rule 66 & 67 C.P.C

To
K.B. Vyas Kamlesh Kumar, S/o Bharathlala Revasankar Vyas Jain, Proprietor "MAA CHAMUNDESWARI PAWN BROKER", D.No.8-15/1, IOB Street, Gajula Mandyam, Renigunta Mandal, Tirupati District.

Please take notice that the D.Hr filed the above E.P. for sale of E.P schedule Property against you for realization of the award/decree amount in the above Arbitration case and the above said Hon'ble court ordered Proclamation of Sale Notice to you to appear before this Hon'ble Court on 20-01-2023 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as afore said the matter will be decided as ex-Parte in your absence.

Hearing Date: 20-01-2023
Time: 10:30AM.

(By Order of the Court)
M.N. Mani, B.A.L., B.L.,
Advocate for Petitioner/Petitioner Advocate

IN THE COIIRT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL 1ST CLASS MAGISTRATE; PUTTUR

E. A. No. 99/2021
E.A. No. 234/2008
E.P. NO. 762005
O.S. No. 327/1987

K. Subbaramaraju (Died)
K. Lakshmamma and 3 others ... Decree-Holders
AND
K. Nagaiah Naidu (Died)
H. Lakshmamma and others ... Judement-Debtors

NOTICE TO RESPONDENTS NO. 27 and 28

R-27. K. Aravind Krishna, S/o K. Muninagulu, aged 40 years,
R.28. K. Anil Kishore, S/o K. Muninagulu, aged 37 years,
No. 27 and 28 are residing at 102, Sreepadha Ramachandra Nilayam, Tirupati town and district ... Respondents No.27 and 28

Please take notice that, the above case was filed by the plaintiff against you for recovery of amount in the above court and same is posted on: 02.03.2023. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.

Hg. date: 02.03.2023

Sri. G. Raja Reddy, B.Com., LL.B
Sri. P. Kumarvel, B.Com., LL.B.
Advocates, Puttur.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 533 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Pooja SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 536 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Chamundeswari SHG (Self Help Group) & Others **...Defendant no-1**
To,
D-1. M/s.Chamundeswari SHG (Self Help Group) Rep. By It's Leaders K. Jamuna ans M.Vasantha, R/o. Satyavedu, Thirupathi Dist. (Old Chittoor Dist), A.P-517588.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 538 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Manjunadha SHG (Self Help Group) & Others **...Defendant no- 1 & 4**
To,
D-1. M/s. Manjunadha SHG (Self Help Group) Rep. By It's Leaders G.Parijatham and K.Saraswathi, R/o. Satyavedu, Thirupathi Dist. (Old Chittoor Dist), A.P-517588.
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 513 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Kanthamma SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 514 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Ankamma SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 515 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Lakshmi SHG-I (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramm R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 520 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Syamala SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 523 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Bismilla SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 524 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Mounika SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 525 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Mathaparameswari SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 527 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Suneetha SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 528 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Chengalamma SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 529 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Jasmin SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 530 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Ganapathi SHG (Self Help Group) & Others **...Defendant no-4**
To,
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD
O.S. NO. 531 of 2018
BETWEEN:
M/s. NABSAMRUDDHI FINANCE LIMITED **...Plaintiff**
AND
M/s. Mugambika SHG (Self Help Group) & Others **...Defendant no-3 & 4**
To,
D-3. Smt. N.Shanthamma, W/o.N.Gopal, Age: 46 years,Occ: Business, #A.K.Street, Naidupet, SPSR Nellore Dist- 524 126
D-4. M/s. CAMEL Mahila MACTS Ltd., Rep. By it's Secretary Smt. M. Eswaramma R/o. Nagarajapuram, Sullurupeta, Thirupathi Dist. (Old SPSR Nellore), A.P-524121.
PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted 19-01-2023. You are hereby summoned to appear in the above Hon'ble Court on 19-01-2023, at 10.30 a.m. either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.
//By order of the court//
SYED YAKOB BA., LLB.
Advocate
Off: 8-3-228/671/A, Beside Police Out- post, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
@ 9849320293, 8886440033.

రాష్ట్రస్థాయి యోగా పోటీలలో..

ప్రతిభ చాటిన విద్యార్థినులు



ప్రజాశక్తి - క్యాంపస్ : డిసెంబర్ 22, 23వ తేదీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన 66వ ఎస్‌జిఎఫ్ అండర్-19 యోగా ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎ.నిఖిత సీనియర్ ఎంపీసీ, పి.తనూజ బైపీసీ సీనియర్ బైపీసీ, ఎ.జగదీశ్వరి సీనియర్ సిఈసీ, పాల్గొన్నారు. అందులో 'ఏ.నిఖిత గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయికి ఎంపికైంది'. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను, 'జాతీయ స్థాయికి ఎంపికైన ఏ.నిఖితను', వీరికి శిక్షణనిచ్చిన ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి అభినందించి, జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి వెళ్లాలని, రాష్ట్రానికి, టిటిడి విద్యాసంస్థలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులను అధ్యాపకులంతా అభినందించారు.

బాల్యవివాహాలకు అడ్డుకట్ట



ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శుక్ర వారం ప్రగతి స్వచ్ఛంద సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయ సమావేశం ప్రగతి డైరెక్టర్ కెవి రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి మండల ఎం.పి.డి.వో ప్రేమ్‌రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి స్వచ్ఛంద సంస్థ చొరవతో బాల్యవివాహాలు చాలావరకు జరగకుండా అడ్డుకట్ట వేశారని తెలిపారు. అలాగే ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం మీద నేటికీ 29 శాతం బాల్య వివాహాలు జరుగుతున్నాయని అన్నారు. బాల్యవివాహాలు అడ్డుకోవడం ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి శివశంకర్, సిడిపిఒ శాంతిదుర్గ, ఎం.ఈ.ఓ భువనేశ్వరి, ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీ



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీ నిర్వహించినట్లు ఏడీఏజే సుబ్రహ్మణ్యం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క దుకాణంలో కూడా ఎరువులు బ్లాక్ మార్కెట్లో అమ్మకూడదని, అలాగే ఎం.ఆర్పి ధరలకు మించి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించినట్లు ఆయన తెలిపారు. ప్రతి దుకాణంలో రికార్డులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలో ఉన్న శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు, బుచ్చి నాయుడు కండ్రిగ, కె.వి.బి పురం మండలాలకు సంబంధించి 150 టన్నుల యూరియా ఆర్బికేలకు వచ్చి చేరిందని ఆయన తెలిపారు. అలాగే రాబోయే రెండు రోజుల్లో ఇంకా కూడా యూరియా వస్తుందని అన్నారు. శ్రీకాళహస్తి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రోబోలో నేడు గ్రాండ్ సెలబ్రేషన్

ఇనయా సుల్తాన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: 2023 జనవరి 1వ తేదీ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 31వ తేదీ నైట్ రోబో డిన్నర్ హోటల్లో గ్రాండ్ సెలబ్రేషన్ నిర్వహించి ఉన్నట్లు బిగ్‌బాస్ ఫేమ్ ఇనయా సుల్తానా, హోటల్ నిర్వాహకులు భరత కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎయిర్ బైపాస్ రోడ్‌లోని రోబో డిన్నర్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారీ స్థాయిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. చెన్నై నుంచి వచ్చే డ్యాన్సర్‌తో డీజే 12 మంది సింగర్లతో సినీ పాటల ఆలాపనతో పాటు బిగ్ బాస్ ఫ్రేమ్ సుల్తానా డాన్స్ మాటామంతి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాత్రి 8:00 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు జరిగే సెలబ్రేషన్‌లకు కేవలం 400 మంది మాత్రమే అనుమతి ఉందని, ఒకరికి రూ.1499, కపుల్స్‌కు రూ.2998, ఆరు సంవత్సరాలు పైబడిన పిల్లలకు రూ.799లు ధర్నా నిర్ణయించామన్నారు. వెజ్ నాన్‌వెజ్ అన్‌లిమిటెడ్ ఫుడ్ అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైకుంఠ ఏకాదశికి భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి

తిరుపతి సిటి : భక్తులు సహనం పాటించాలని, ప్రతి ఒక్క భక్తునికి వైకుంఠ దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని టిటిడి పేర్కొంది. తిరుపతి నగరంలో తొమ్మిది ప్రాంతాల్లో వైకుంఠ ఏకాదశికి టోకెన్లు జారీ చేసే కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం అనంతపూర్ ఎం.రవిప్రకాష్ ఐపిఎస్, ఎస్పి పరమేశ్వరరెడ్డి రామచంద్రపుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్ కేంద్రాలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు జారీ చేశారు. అనంతరం తిరుమల నందు కూడా టీటీడీ ఎస్‌ఓ నరసింహ కిషోర్ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పికులశేఖర్ పరిపాలన, ఎస్ బి డిఎస్, పి సురేందర్ రెడ్డి, ఈస్ట్ డిఎస్పి మురళీకష్ణ, సిఐలు శివప్రసాద్ రెడ్డి, అబ్బన్న, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే యువత ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-పెళ్లకూరు: విద్యతోనే యువత ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని.. విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని సూళ్లూరుపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం తాళ్ళాయిపాడు గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని సర్పంచ్ కుమారికల్పన ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుధీర్‌రెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, రవికుమార్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో సచివాలయ కన్వీనర్లదే బాధ్యత

ప్రజాశక్తి -సత్యవేడు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపు సచివాలయ కన్వీనర్ల భుజస్కంధాలపై ఉందని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం స్థానిక బేరి శెట్టి కల్యాణ మండపంలో వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కన్వీనర్లు, గ్రామ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ విజయలక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాలాజీ రెడ్డి, బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు కాని అనేక సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్రంలో అమలు జరుగుతున్నట్టు ఆయన గుర్తు చేశారు. ఇకపై ప్రతి సంక్షేమ పథకం లబ్ధి అర్హులకు చేరేలా దష్టి సారించి పార్టీ బలోపేతానికి బాధ్యత తీసుకోవాలని కోరారు. పనిచేసే కన్వీనర్లకు రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సమావేశంలో మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, ఎంపిటీసీలు శరవణ, బాలయ్య, సర్పంచులు రవిరెడ్డి, శేఖర్, మునిస్వామి, గోవింద్ స్వామి, రూబెన్, పోలమ్మ, నాయకులు సోమశేఖర్, గోవింద స్వామి, శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీ బాబుయాదవ్, గురు ప్రసాద్ రమణ, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది నెలలుగా వెలగని వీధిలైట్లు: సిపిఎం



ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కమ్మకొత్తూరు పంచాయతీలో శుక్రవారం సిపిఎం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీకాళహస్తి మండల పార్టీ ప్రధాన బాధ్యుడు గంధం మణి, పెనగడం గురవయ్య పాల్గొన్నారు. శాఖ సమావేశం అనంతరం పంచాయతీలో ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ పంచాయతీలో గత ఎనిమిది నెలలుగా వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో గ్రామ ప్రజలు రోడ్డు మీదకు రావాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని సంబంధిత అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. అలాగే ఎండిన చెట్లు విరిగి కరెంటు తీగల మీద పడి పెనుప్రమాదం జరుగుతుందని తెలిసిన ప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. కమ్మకొత్తూరు పంచాయతీలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులు వెనువెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించక పోతే మండల కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శ్రీనివాసులు, నాగయ్య, శేషయ్య, వెంకటేష్, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అనుమతి లేకుండా పట్టణంలో..

గ్యాస్ పైప్‌లైన్లకు గుంతలు తీయొద్దు

మునిసిపల్ కమిషనర్



ప్రజాశక్తి-నాయుడుపేట: గ్యాస్ పైప్‌లైన్ సిస్టం ద్వారా ప్రజలకు అందించేందుకు ఇళ్ల ముందు తీస్తున్న గుంతలు ప్రజల అనుమతితో మాత్రమే తీయాలని వారు వద్దంటే బలవంత పెట్టే అధికారం ఎవరికి లేదని నాయుడుపేట మునిసిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఈ విషయమై ప్రజాశక్తి విలేకరితో ఆయన ముచ్చటించారు.

కొంతకాలంగా నేరుగా పైప్‌లైన్ ద్వారా గ్యాస్ ఇళ్లకే అందిస్తామంటూ పట్టణంలోని ప్రతి ఇంటిలో గ్యాస్ పైపులు అమర్చారన్నారు. ఇప్పుడు వాటి కోసం ప్రతి వీధిలో అధికారికంగా ప్రజల అనుమతి లేకుండా, వాళ్ళకసలేమి వివరించకుండా గ్యాస్ పైపులకు గుంతలు తీయాలని, ఇళ్లముందు అడ్డంకులు తీయండంటూ అజమాయిసి చలాయిస్తూ అవసరం లేని వీధిలో కూడా శుభ్రంగా ఉన్న రోడ్లను పగల కొడుతూ పాడు చేస్తున్నారంటూ కొందరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి చెప్పాలో తెలియక వారు పడుతున్న ఇబ్బందులపైన మునిసిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా ఆయనపై విధంగా స్పందించారు. ఇది పూర్తిగా ప్రయివేటు ప్రాజెక్టని ప్రజల అనుమతి తీసుకుని పైపు లైన్లకు గుంతలు తీయాలని వారికి ముందుగానే సూచించడం జరిగిందని వాళ్ళు ఇలా చేస్తున్న విషయం ఇప్పటి వరకు తన దృష్టికి ఎవరు తీసుకురాలేదన్నారు. ప్రజలు ప్రయివేటు ప్రాజెక్టులు కచ్చితంగా తీసుకోవాలని ఎవ్వరు చెప్పలేదని వాళ్ళు వద్దంటే ఎటువంటి ప్రాజెక్టు జరగదని ఇది ఆయన మాటగా ప్రజాశక్తి పత్రిక ద్వారా ప్రజలకు తెలియజేయా ల్సిందిగా ఆయన కోరారు.

సాంకేతిక విద్య అందించడమే జగనన్న ధ్యేయం



ట్యాబ్‌ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రతి నిరుపేద విద్యార్థికి సాంకేతిక విద్యను అందించి ఒక ఇంజినీరుగానో, డాక్టరు గానో చదువుకోవడంతోనే ఆ కుటుంబం బాగుపడుతుందన్న ధృడసంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి నుండి సాంకేతిక విద్యను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువున్న 184 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలం యుగందర్ రెడ్డి, డిసి ఎమ్మెస్ మాజి ఛైర్మన్ సామకోటి సహదేవరెడ్డి, జెట్పీటిసి కె.స్వరూప, ఎంపిడిఒ దేవేంద్ర బాబు, ఎంఈఓ యం.సత్య నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాకాల: మండలంలోని ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శుక్రవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. మండలంలో పాకాల, దామలచెరువు జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా,స్థానిక నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. పాకాల మండలంలో మొగరాల, దామలచెరువు, బందార్లపల్లి, పాకాల, కె.వడ్డేపల్లి, ఓ.సి పల్లికి సంబంధించిన స్కూళ్లలో 467 మంది పిల్లలకు ట్యాబ్‌లు పంపిణీ చేశామని అన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-పెళ్లకూరు: మండలంలోని గ్రామాలు, పరిసర ప్రాంతాలకు సంబంధించి డిసెంబర్ 31వ తేదీ రాత్రి నూతన సంవత్సర వేడుకలు అంటూ ద్విచక్ర వాహనాల్లో హైవేపై, గ్రామ వీధుల్లో తాగి వేగంగా వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, వాహనాలపై తాగి ముగ్గురు అంతకంటే ఎక్కువ ప్రయాణం చేస్తూ అల్లరి చేసినట్లు కనిపిస్తే కఠినమైన శిక్షతోపాటు వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులు, హోటల్స్ నిర్ణీత సమయంలో మూసి వేయనిచో వారిపై కూడా కఠిన చర్యలు తప్పవన్నారు. రాత్రివేళ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పట్టుబడిన వారిపై కేసును నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన తెలియజేశారు.

శ్రీకాళహస్తి : కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ యువత చేసుకునే డిసెంబర్ 31 అర్ధరాత్రి వేడుకలకు పోలీసు అనుమతి లేదని వన్‌టౌన్ సీఐ అంజూ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యుత్సాహంతో రోడ్ల మీదకు వచ్చినా, మద్యం తాగి వాహనాలను జిగ్‌జాగ్‌గా నడిపినా, రోడ్లపై కేకులు కట్ చేసినా కేసులు పెడతామని హెచ్చరించారు. న్యూ ఇయర్ సంబరాలను వారి వారి ఇళ్లల్లో ప్రశాంతంగా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని సూచించారు.

చిన్నగొట్టిగల్లు : కొత్తసంవత్సరం జనవరి ఒకటిని పోలీసు నిబంధనలకు లోబడి జరుపుకోవాలని అతిక్రమిస్తే జర్యలు తప్పవని భాకరాపేట ఎస్ఐ ప్రకాష్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రోడ్డుపైన కేక్ కటింగ్‌లు అనుమతించబడవని, బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయడం నిషేధమని మద్యపానం తాగి వాహనాలు నడిపడం లాంటివి చేస్తే వారి వాహనాలు సీజ్ చేయబడునని తెలిపారు.

రేణిగుంట: నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ రామచంద్ర, సీఐ రామసుబ్బారెడ్డి తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదని.. కొత్త సంవత్సరం సందర్భంగా మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడితే జరిమనా తో పాటు వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు కూడలి వద్ద కేకులు కట్ చేసి సంబరాలు చేసుకోవడం, కేరింతలు వేయడం చేయరాదని సూచించారు. పలుచోట్ల పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నూతన సంవత్సరాదికి పటిష్ట బందోబస్తు

పిచ్చాటూరు: నారాయణవనం, పిచ్చాటూరు, కేవీబీపురం, వడమాలపేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని పర్యాటక కేంద్రాలు, ఆలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పుత్తూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో ఆయన సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు.

నాయుడుపేట: నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ శనివారం రాత్రి పది గంటల తర్వాత అనవసరంగా తిరిగినా.. గుంపులుగా తాగి అల్లర్లు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట మండల సీఐ ప్రభాకర్ రావు తెలిపారు.

స్వామివారి దర్శనం నిలుపుదల ప్రచారం అవాస్తవం : టిటిడి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో:

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆనందనిలయం బంగారు తాపడం పనుల కోసం స్వామివారి దర్శనాన్ని ఆరు నెలల పాటు నిలిపివేస్తారని కొన్ని ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వార్తలు వాస్తవం కాదని టిటిడి పేర్కొంది. ఈ అంశానికి సంబంధించిన వాస్తవ వివరాలను శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు తెలియజేశారు. టిటిడి ఆగమ సలహామండలి సూచనల మేరకు తిరుమల శ్రీవారి ఆలయ ఆనందనిలయం బంగారు తాపడం పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేయాలని టిటిడి ధర్మకర్తల మండలి నిర్ణయించింది. ఈ మేరకు బాలాలయం ఏర్పాటుకు ఆలయ అర్చకులు 2023, మార్చి1న తేదీన ముహూర్తంగా నిర్ణయించారు. ముందుగా వారం రోజులపాటు బాలాలయ నిర్మాణానికి అవసరమైన వైదిక క్రతువులు నిర్వహిస్తారు. ఇందులోభాగంగా గర్భాలయంలోని మూలమూర్తి జీవకళలను కుంభంలోకి ఆవాహన చేసి బాలాలయంలో ఏర్పాటు చేసే దారు(కొయ్య) శ్రీ వేంకటేశ్వర స్వామివారి విగ్రహంలోకి ప్రవేశపెడతారు. ఆ తర్వాత ఆనంద నిలయానికి బంగారు తాపడం పనులు చేపడతారు. ఇందుకోసం పట్టే ఆరు నెలల సమయంలో గర్భాలయంలోని మూలమూర్తిని భక్తులు యధావిధిగా దర్శించుకోవచ్చు. బాలాలయంలోని దారు విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకోవచ్చు. గర్భాలయంలో మూలమూర్తికి ఆర్జిత సేవలు ఏకాంతంగా నిర్వహి స్తారు. గర్భాలయంలో మూలమూర్తికి, బాలాలయంలోని దారు విగ్రహానికి ఉదయం సుప్రభాతం నుండి రాత్రి ఏకాంత సేవ వరకు అన్ని ఆర్జిత సేవలు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారికి నిర్వహించే కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలన్నీ యధావిధిగా జరుగుతాయి. 1957-58వ సంవత్సరంలో ఆనంద నిలయానికి బంగారు తాపడం జరిగిన సందర్భంలో, 2018వ సంవత్సరంలో శ్రీవారి ఆలయంలో బాలాలయం నిర్వహించిన సందర్భంలో ఉన్న రికార్డుల ప్రకారం భక్తులకు శ్రీవారి మూలమూర్తి దర్శనం, ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం తదితర సేవలు నిర్వహించడం జరిగింది. వాస్తవం ఇలా ఉండగా, కొన్ని ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల్లో 6 నెలల పాటు శ్రీవారి మూలమూర్తి దర్శనం ఉండదని జరుగుతున్న దుష్ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.



శ్రీవారి సేవలో తమిళనాడు గవర్నర్

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీవారిని తమిళనాడు రాష్ట్ర గవర్నర్ అర్.ఎన్.రవి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శుక్రవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను గవర్నర్ దంపతులకు అందజేశారు. దర్శనం అనంతరం అర్.ఎన్.రవి దంపతులు వెంకమాంబ అన్నదాన భవనంలో అన్నప్రసాదాలను స్వీకరించారు..

యూటీఎఫ్ క్యాలెండర్లు అవిష్కరణ

ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బుచ్చినాయుడు కండ్రిగ శాఖ నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను శుక్రవారం ఎంఈవో రవీంద్రనాథ్ ఆవిష్కరించారు. యూటీఎఫ్ నాయకులకు, ఉపాధ్యాయులకు ఎంఈవో ముందస్తు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, రమేష్, రవిచంద్ర, సాహిదా బేగం, శివారెడ్డి ప్రసాద్ రావు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన వారంతపు సంత

ప్రజాశక్తి - బిఎన్‌కండ్రిగ: మండలంలోని శుక్రవారం వారాంతపు సంత కొనుగోలుదారులతో కళకళలాడింది. నూతన సంవత్సరం సందర్భంగా 28 పంచాయతీల కొనుగోలుదారులు సంతలో వారికి కావలసిన ఇంటి సామగ్రి, కూరగాయలు కొత్త దుస్తులు, పిల్లలకు, పెద్దలకు కావలసిన అన్ని వస్తువులను ఆనందంగా కొనుగోలు చేశారు. సంతలో వస్తువులు తక్కువ రేటుకు ఇవ్వడంతో స్త్రీలు ముందస్తుగానే వస్తువులు కొనడంలో రద్దీ ఎక్కువ అయ్యింది. దీంతో స్థానిక పోలీసు సిబ్బంది సంత జరుగు స్థలానికి వచ్చి సంతయజమానులను, కొనుగోలుదారులను రాకపోకలకు ఇబ్బంది పెడుతున్న వాహనదారులను అదుపు చేశారు.

భోజనాలు పంపిణీ

ప్రజాశక్తి- గూడూరు రూరల్: గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో పోండల రమనయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పోండల రాము నరేష్, త్రోవగుంట బాలసుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు టీవీ సుమంత్ సాయి సహకారంతో శుక్రవారం వృద్ధాశ్రమంలోని నిరుపేదలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ఇబ్రహీం, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, ప్రభాకర్(రిటైర్డ్ ఎస్ఐ), కేఆర్‌ఎం సుధీర్ (డీఎస్ఆర్ మొబైల్స్), వాచ్‌షాప్ రాము, కోట వెంకటేశ్వర్లు, ఆక్వా రమేష్, కృష్ణ రెడ్డి, దోనిపర్తి సాయి తేజ, సీవీఆర్ న్యూస్ సతీష్, నిర్వాహకురాలు కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దొరవారిసత్రం పిహెచ్ సి పరిధిలోని ఎంజెపి బిసి రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పద్మావతి విద్యార్థులకు అంటువ్యాధులు, వాటికి చికిత్స నివారణ మార్గాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూళ్లూరుపేటకు చెందిన సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ రాత్రి సమయంలో దోమల తెరలు వాడితే బాగుంటుందని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. కమ్యూనిటీ ఆఫీసర్ సిహెచ్ సంపూర్ణమ్మ, హెల్త్ విజిటర్ బి మైథిలి, ఆరోగ్య కార్యకర్తలు సుధాకర్, విజయ్‌కుమార్, రత్నయ్య పాల్గొన్నారు.

శ్రీవారి 2022 సంవత్సరం గణాంకాలు

ప్రజాశక్తి -తిరుమల: 2022 సంవత్సరం శ్రీవారిని భక్తులు భారీగా దర్శించుకున్నారు. .ఈ సంవత్సరం జనవరి 1నుండి డిసెంబర్ 29 వరకు వివరాలు ఇలా వున్నాయి..రికార్డు స్థాయిలో 2.35 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి హుండీ ద్వారా ఆదాయం 1320 కోట్లు సమకూరింది.. కళ్యాణకట్టలో 1.08 కోట్ల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. లడ్డూ ప్రసాదాలు 11.42 కోట్లు విక్రయించారు.

ఆరడుగుల పాము పట్టివేత


ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక బెస్త వీధిలోని ఒక ఇంట్లో దూరిన ఆరడుగుల జెర్రిపోతు పాము శుక్రవారం హల్‌చేసింది. ఇంటి యజమానులు భయప్రాంతులకు గురై అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. స్నేక్ స్నాచర్ శ్రీకాంత్ వెంటనే అక్కడికి చేరుకుని పామును సురక్షితంగా పట్టుకొని అటవీప్రాంతంలో విడిచిపెట్టారు.

జిల్లాస్థాయిలో విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీలను పీడీ గోపీకృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. పోటీల్లో జిల్లాల్లోని పలు మండలాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, బాబు, వైస్ ఎంపీపీ మునుస్వామిరెడ్డి, దేవేంద్రరెడ్డి పర్యవేక్షించారు.

ఉచిత వైద్యసేవలు



ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని ఊరందూరు పంచాయతీ గ్రామ సచివాలయ ఆవరణలో శుక్రవారం తిరుపతి బాలాజీ మెడికల్ కాలేజ్ - ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరందూరు, ఊరందూరు హరిజనవాడ, ముల్లపూడి గిరిజన కాలనీ, విశాలాక్షి నగర్ తదితర ప్రాంతాల నుంచి సుమారు 160 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు వైద్యులు బ్రహ్మానందం తెలిపారు. కార్యక్రమంలో ఊరందూరు గ్రామ సచివాలయ డీడీవో చక్రవర్తి పాల్గొన్నారు.

నేడు వాహనాలకు వేలం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : పుత్తూరు సెబ్ స్టేషనులో శనివారం మద్యం అమ్మకాల్లో పట్టుబడిన వాహనాలకు వేలం వేయనున్నట్లు పుత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ కష్ణ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ధరావతు చెల్లించి పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి

నివాళులర్పించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- పిచ్చాటూరు: గుండెపోటుతో రైతు మరణించిన ఘటన పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉదయం 3 గంటలకు జరిగింది. గ్రామస్తుల తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి.. నీరువాయి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన బత్తయ్య కుమారుడు రవి (38) గుండెపోటుతో మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి. వ్యవసాయ జీవనాధారంగా జీవిస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నింద్ర చెరుకు కర్మాగారం నుంచి బకాయిలు రావలసినా రాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో ఉదయం 3 గంటలకు గుండెపోటు రావడంతో ఇంటి వద్దే మరణించాడు. రైతు మృతి చెందిన వార్త తెలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హుటాహుటిన నీరువాయి గ్రామానికి విచ్చేసి మృతుడు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుడు కుంటుబాన్ని అన్ని విధాల ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే పాటు నీరువాయి సర్పంచ్ వెంకటేష్ మోహన్ పాలపద్మనాభం ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -పెళ్లకూరు: మండలంలోని పెళ్లకూరు వద్ద ఎన్ హెచ్ 71 జాతీయ రహదారి పక్కన ఉన్న పెట్రోల్ బంకు దగ్గర శుక్రవారం తెల్లవారుజామున శ్రీకాళహస్తి నుండి నాయుడుపేట వైపు వెళుతున్న బాటసారిని శ్రీకాళహస్తి వైపు నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలతో పడి ఉన్న వ్యక్తిని స్థానికులు గుర్తించి 108కి సమాచారం ఇవ్వడంతో అతనిని నాయుడు పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మరణించాడు.అతని వయసు సుమారు (40)సంవత్సరాలు సమాచారం తెలుసుకున్న పెళ్లకూరు మండల ఎస్ఐ సిహెచ్ కృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి ఇండస్ట్రీస్‌లో అగ్నిప్రమాదం



ప్రజాశక్తి -రేణిగుంట : మండలంలోని గురవరాజు పల్లి సమీపంలో గల శ్రీవారి ఇండస్ట్రీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్రవారం శ్రీవారి ఇండస్ట్రీలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరగడంతో మంటలు వ్యాపించి భారీగా ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న రేణిగుంట అర్బన్ సీఐ రామ సుబ్బారెడ్డి సంఘటనా స్థలానికి చేరు కున్నారు. కంపెనీలో మంటలు చుట్టుపక్కల వ్యాపిస్తుండడంతో ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో 10 కోట్ల మేరకు నాన్ ఓవెన్ ఫాబ్రిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అగ్నికి ఆహుతి అయింది. 35 మంది కార్మికులు క్షేమంగా ఉన్నారని వారికి తృటిలో పెను ప్రమాదం తప్పిందని అగ్నిమాపక శాఖ సహాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి కంపెనీ యాజమాన్యం ప్రకటించింది. సంఘటనా స్థలానికి ఆర్డీఓ రామారావు, తహశీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో హరిబాబులు చేరుకొని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును కంపెనీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు.

నేరాలు తగ్గించడంతో ప్రజల భద్రత పెరిగింది


సత్యవేడు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి -సత్యవేడు: నేర నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల 2022లో నేరాల శాతం గణనీయంగా తగ్గినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిఐ కార్యాలయంలో ఈ ఏడాది నమోదైన కేసులు, ఆస్తుల రికవరీ తదితర అంశాలను ఎస్ఐ పురుషోత్తం రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో వెల్లడించారు. నేర నిర్మూలనకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల సంచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇదే కాకుండా ఎవరైనా స్థానికులు బయట ఊరికి వెళ్ళినప్పుడు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే సంబంధిత కాలనీలో పోలీసుల గస్తిని ముమ్మరం చేస్తామన్నారు.

ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరం ముందస్తుశుభాకాంక్షలు

సత్యవేడు పోలీసు సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ 2023 నూతన ఆంగ్ల సంవత్సరం ముందస్తు శుభా కాంక్షలు స్థానిక సీఐ శివ కుమార్ రెడ్డి, ఎస్ఐలు పురుషోత్తం రెడ్డి, వీరాంజనేయులు తెలుపుకున్నారు

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : వచ్చే ఏడాది జనవరి 27వ తేదీన ప్రారంభం కానున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో లోకేష్ పాదయాత్రపై టిడిపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. పాదయాత్ర విజయవంతం పై నాయకుల సమాలోచించారు. చక్రాల ఉష తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : జనవరి 27న కుప్పం నుండి ప్రారంభమై 400 రోజులు 4000 కిమీ జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్ర వారం పుత్తూరు కార్వేటినగర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి యువగళం పాదయాత్ర బ్యానర్ విడుదల చేశారు. పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ఎన్ఎన్ ధనపాల్, డిఎస్ గణేష్. యుగంధర్, ఆనంద్, షణ్ముగం రెడ్డి, మాధవ నాయుడు, డిజి ధనపాల్, ఏలుమలై రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగలు అరెస్ట్-సొత్తు స్వాధీనం

తిరుపతి సిటీ : అలిపిరి పోలీస్ స్టేషన్, సిసిఎస్ పోలీస్ స్టేషన్ లో నమోదైన దొంగతనాల కేసులలో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి అర్బన్ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరస్తులు గత కొంత కాలంగా జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ ఇప్పటికే పలు రకాల కేసులలో ముద్దాయిలుగా ఉన్నారు. వీరిపై విశాఖపట్నం, మల్కాపురం పోలీస్ స్టేషన్ నందు దొంగతనాలకు పాల్పడిన కేసుల లో కూడా జైలుకు వెళ్లి శిక్షను అనుభవించి, మరల జైలు నుండి విడుదల అయి అలవాటు పడిన నేరస్తులుగా, తిరుపతి - కడప కు వెళ్లే బస్సులలో ప్రయాణికుల మాదిరిగా, ప్రయాణిస్తూ బస్సులలో ప్రయాణించే వారితో సన్నిహితంగా ఉంటూ వారి బ్యాగులో ఉన్న విలువైన వస్తువులు దొంగతనాలు చేస్తూ నేరాలకు పాల్పడే వారు. వీరిపై నిఘా ఉంచిన అలిపిరి పోలీసులు, క్రైమ్ పోలీసులు తిరుపతి మంగళం రోడ్డులోని ఆర్టీవో కార్యాలయం వద్ద బస్ స్టాప్ ముందు అనుమానాస్పదంగా ఉన్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో అర్. కష్ణమ్మ (42), జ్యోతి (37), గాయత్రి (27), విమల (36), మైనర్ నిందితుడు ఏ గణేష్ ను అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి 358 గ్రాములు బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసులను ఆయన అభినందించారు.

చెరువుకు గండి పూడ్చిన నాయకులు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగ మండలం పీవీకండ్రిగ పంచాయతీ చెందిన కష్ణాపురం చెరువు తుపాన్ కారణంగా గండిపడింది. స్పందించిన పీవీ కండ్రిక సర్పంచ్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు యనమల ప్రసాద్ చొరవ తీసుకొని శుక్రవారం ఉదయం జేసీబీతో చెరువుకు పడిన గండిని పూడ్చారు. గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.